## అధ్యాయము 20

# దేవుని వాగ్దానములను భద్రపరచుట

20వ అధ్యాయము మరోసారి అబ్రాహాము మరియు శారా యొక్క సంచారమును తెలియజేస్తుంది. గేరారులో జరిగిన సంఘటనలు 12వ అధ్యాయములో ఐగుప్తులో జరిగిన వాటిని పోలియున్నది.

### అబ్రాహాము మోసము మరియు అబీమెలెకు అమాయకత్వము (20:1–7)

**[1]అక్కనుండి అబ్రాహాము దక్షిణ దేశమునకు తర్లిపోయి కాదేషుకును
షూరుకును మధ్యప్రదేశములో నివసించి గెరారులో కొన్నాళ్లు ఉండెను. [2]అప్పుడు
అబ్రాహాము తన భార్యయైన శారానుగూర్చి– ఈమె నా చెల్లెలని చెప్పెను గనుక
గేరారు రాజైన అబీమెలెకు శారాను పిలిపించి తన యింట చేర్చుకొనెను. [3]అయినను
రాత్రివేళ దేవుడు స్వప్నమందు అబీమెలెకునొద్దకు వచ్చి– నీవు నీ యింట
చేర్చుకొనిన స్త్రీ ఒక పురుషునికి భార్య గనుక ఆమె నిమిత్తము నీవు చచ్చినవాడవు
సుమా అని చెప్పెను. [4]అయితే అబీమెలెకు ఆమెతో పోలేదు గనుక అతడు–ప్రభువా
ఇట్టి నీతిగల జనమును హతము చేయుదువా? [5]– ఈమె నా చెల్లెలని అతడు నాతో
చెప్పలేదా? మరియు ఆమె కూడా– అతడు నా అన్న అనెను. నేను చేతులతో ఏ
దోషము చేయక యథార్థహృదయముతో ఈ పని చేసితిననెను. [6]అందుకు దేవుడు–
అవును, యథార్థహృదయముతో దీనిని చేసితివని నేనెరుగుదును; మరియు నీవు
నాకు విరోధముగా పాపము చేయకుండ నేను నిన్ను అడ్డగించితిని; అందుకే నేను
నిన్ను ఆమెను ముట్టనియ్యలేదు. [7]కాబట్టి ఆ మనుష్యుని భార్యను తిరిగి అతని
కప్పగించుము; అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును, నీవు
బ్రతుకుదువు. నీవు ఆమెను అతని కప్పగించనియెడల నీవును నీవారందరును
నిశ్చయముగా చచ్చెదరని తెలిసికొనుమని స్వప్నమందు అతనితో చెప్పెను.**

**వచనము 1.** అబ్రాహాము యొక్క తరువాత ప్రయాణము యొక్క ఆరంభ బిందువుతో ఈ అధ్యాయము ప్రారంభమౌతుంది. **అక్కడనుండి** అను వాక్యము లోతు ఒకప్పుడు కాలిపోయిన, పొగతో నిండిన ప్రదేశము ఆయన చూసెను అని కూడా అనువదించబడుతుంది (19:27, 28). అబ్రాహాము యొక్క ప్రయాణములో అతని కుటుంబమంతా పాలివారు కాబట్టి, "అక్కడనుండి" అను పదము ఎక్కువగా తను గుడారము వేసుకునియున్న "మమ్రే దగ్గరనున్న సింధూరవనము" నుండి అని సూచిస్తుంది (18:1).

దక్షిణాన ఉన్న **నెగెవుకు** పితరుడు ఎందుకు వెళ్లాడో వాక్యములో వివరించబడలేదు. అయితే, తరువాత పశ్చిమాన ఐగుప్తు వైపున ఉన్న **కాదేషుకును షూరుకును మధ్యప్రదేశములో** నిసించిరని అది చెబుతుంది. హాగరు పారిపోయిన ప్రదేశమే ఈ ప్రదేశము (16:7, 14 పై వ్యాఖ్యానం చూడండి). ఎంత కాలం అబ్రాహాము అక్కడ నివసించెనో తెలియదు కాని తరువాత అతను తన పరివారం ఉత్తర వైపుకు కదలి మరియు ఒక పరదేశిగా గెరారులో నివసించెను (גּוּר, *gur*). గెరారు ఎక్కడ ఉన్నదో తెలియదు; కాని టెల్ హరారు ఆ స్థలము కావచ్చు, అది సుమారు తొమ్మిది మైళ్లు ఆగ్నేయ గాజాలో మరియు పదిహేను మైళ్లు వాయువ్య బెయేర్షెబాలో ఉంది.[1]

**వచనము 2. గెరారు రాజు అబీమెలెకుగా** చెప్పబడ్డాడు, దీనికి "నా తండ్రి రాజు" అని అర్థం. "అబీమెలెకు" వ్యక్తిగత పేరు కంటే కూడా ఐగుప్తులో "ఫరో" వలె లేదా తరువాత రోములో "కైసరు" వలె ఒక రాజరిక పేరులా కనిపిస్తుంది.[2] తరువాత గెరారు రాజైన "అబిమెలెకు" గురించి ఆదికాండము 26:1లో చెప్పబడింది.

ఇక్కడ, రెండో సారి, అబ్రాహాము తన **భార్య శారా గురించి** ఇలా అబద్ధము చెప్పెను, **ఈమె నా చెల్లెలు** (12:19 చూడండి). మునుపటి సంఘటనకు విరుద్ధంగా (12:11 చూడండి), పితరుడు ఆమె అందం గురించి పొగడలేదు. సుమారు ఇరవై–ఐదు యేండ్లు గడచినవి మరియు శారా వయస్సు ఇప్పటికీ దాదాపు తొంబై సంవత్సరాలు. ఈ వివరణలు ఎలా అర్థంచేసుకోవాలి?

అప్పుడు అయుష్కాలం చాలా ఎక్కువ కావడంతో, శారా నడివయస్కురాలై ఆకర్షనీయంగా ఉందనడానికి అవకాశం ఉంది. ఆమె కొనసాగిన అందం అబ్రాహాము ఆదికాండము 20:11లో ఇచ్చిన వ్యాఖ్యానంలో కనిపిస్తుంది: "ఈ స్థలమందు దేవుని భయము ఏమాత్రమును లేదు గనుక నా భార్య నిమిత్తము నన్ను చంపుదురనుకొని చేసితిని." ఐగుప్తుకు సమాంతరంగా, అదే భయం శారా యొక్క అందంతో అనుసంధానించబడింది (12:11, 12). పాఠకుడు ఐగుప్తులోని మునుపటి కథనుండి సారూప్యతను కలుపుతారని గ్రహించి రచయిత గెరారులో జరిగిన కథ వివరాలను కలపాల్సిన అవసరంలేదు అని అనుకొనియుండవచ్చును.

మరొక అనువాదం ఏమిటంటే, అబీమెలెకు శారా యొక్క అందమును బట్టి

కాక కొన్ని సైనిక లేదా ఆర్థిక కారణాల వలన శారాని చేర్చుకొనెను. 13:2 ప్రకారముగా అబ్రాహాము గొప్ప ధనవంతుడు. మరియు అతనకి సుమారు 318 సైనిక దళం ఉన్నారు (14:14). ఈ సమయానికి, అతనకి చాలా గొఱ్ఱెలమందలు మరియు యుద్ధనైపుణ్యం కలిగిన పశువుల కాపరులు ఉండవచ్చు. అతను శక్తివంతమైనవాడు మరియు గెరారు ఫిలిష్తీయుల రాజుకు మిత్రదేశాల పితరుడు కావలసి యుండవచ్చును. ఈ అభిప్రాయం కొంత మెరుగైనప్పటికీ, ఇది 20:11లో ఉన్న అబ్రాహాము భయమును లెక్కించదు: "నా భార్య నిమిత్తము నన్ను చంపుదురు."

**వచనము 3. రాత్రివేళ దేవుడు స్వప్నమందు అబీమెలెకునొద్దకు వచ్చెను.** ఇది మరియొక ఆశ్చర్యమైన వాక్య భాగము ఎందుకంటే, మెల్కీసెదెకు (14:18–20), బిలాము ( సంఖ్యా. 22–24), మరియు ఫరో నెకో (2 దిన. 35:22),[3] వలె అబ్రాహాము మరియు అతని వంశస్తులకు పాత నిబంధన గ్రంథములోని దేవుని ప్రకటనపై సర్వాధికారం లేదు. దేవుడు తనను రాజుకు కనుపరచుకునే ముందు ఎంత సమయం గడచినదో కథనంలో చెప్పబడలేదు. అయితే, దేవుడు అబీమెలెకు కుటుంబంలో ఉన్న ప్రతి స్త్రీ గర్భమును మూసివేసెను తద్వారా వారికి సంతానము కలుగలేదని 20:17, 18లో చెప్పబడింది. ఈ యొక్క వివరణ అబీమెలెకు శారాని తీసుకొనుటకు మరియు దేవుడు అబీమెలెకుకు స్వప్నమందు కనపడడానికి మధ్య కాలం సుమారు కొన్ని నెలలు కావచ్చు అని తెలియజేస్తుంది. స్త్రీలంతా వారు గర్భం ధరించలేరని తెలుసుకోవడానికి కొంతకాలం పట్టింది.

దేవుడు బహిరంగంగా రాజును ఇలా హెచ్చరించాడు: **నీవు నీ యింట చేర్చుకొనిన స్త్రీ ఒక పురుషునికి భార్య గనుక ఆమె నిమిత్తము నీవు చచ్చినవాడవు సుమా అని చెప్పెను.** ప్రాచీన ప్రపంచమంతటిలో, వ్యభిచారమునకు గల శిక్ష మరణము, అలాటి శిక్ష తరువాత మోషే ధర్మశాస్త్రంలో చేర్చబడింది (లేవీ. 20:10; ద్వితీ. 22:22). దీనికి అదనంగా, ఈ వివరణ ఆదికాండము 12:17లో ఆయన తన అంతఃపురంలోకి శారాని తీసుకువెళ్లినప్పుడు ఫరో పైకి తెగుళ్లు రావడాన్ని గుర్తుచేస్తుంది. ఫరో మరియు అబీమెలెకు వీరిద్దరూ దేవుని శాపమును అనుభవించారు (12:3 చూడండి). ప్రతి మనిషి తన భార్యను తీసుకొనుటలో అబ్రాహాముతో తప్పుడు సంబంధం కలిగి యుండెను.

**వచనము 4. అబీమెలెకు ఆమెతో పోలేదు** అని చెప్పి తనను తాను రక్షించుకొనెను. קָרַב (*qarab*) అను హెబ్రీ పదమునకు "సమీపించు" లేదా "దగ్గరకు వచ్చి" అని అర్థం; అయితే, ఇలాటి సందర్భాలలో ఇది లైంగిక సంబంధం కోసం కలవడం, రాజు శారాతో అలా కలిసిన విషయాన్ని గట్టిగా ఖండించాడు అని సూచిస్తుంది (లేవీ. 18:6, 14, 19; ద్వితీ. 22:14; యెష. 8:3).

అప్పుడు రాజు ప్రభువును[4] ఇలా అడిగెను (తను) **నిర్దోషిగా ఉన్నపటికీ నీతిగల జనమును హతము చేయుదువా.** అబీమెలెకు ఇక్కడ వ్యక్తిగతంగా

కాకుండా "జనమును" అని సంబోధించి మాట్లాడుతున్నాడు ఎందుకంటే ప్రాచీన ప్రజలు, రాజు మీద రాబోయే దేవుని ఉగ్రత జనమంతటిపైన వస్తుందని భావించేవారు. దేవుని శాపము అప్పటికే రాజు గారి భార్యపై మరియు తన కుటుంబంలో మిగతా స్త్రీలపై పడిందని (20:17, 18), దేవుడు తన జనమంతటిని నాశనం చేస్తాడని అబీమెలెకు భయపడ్డాడు. ఈ విషయంలో ఆయన యొక్క విన్నపం ఏంటంటే, తను మరియు తన ప్రజలు అమాయకులు మరియు ఈ శిక్షను పొందుకోటానికి అర్హులు కారు, ఎందుకంటే శారా పెండ్లియైన స్త్రీ అని ఎవ్వరికీ తెలియదు.

**వచనము 5.** రాజు తన స్థితిని, అబ్రాహాము మాటలను గుర్తుచేస్తూ ఇలా నొక్కి చెప్పెను **ఈమె నా చెల్లెలు** (20:2), మరియు శారా మాటలను **ఈయన నా సహోదరుడు** (12:13 చూడండి). ఈ మొత్తం విషయంలో దేవుడు (అతని) **యధార్థ హృదయమును మరియు** (అతని) **నిర్దోషచేతులను** గుర్తించాలని చెప్పాడు. అనువదించబడిన "యదార్థ" (תֹּם, *thom*) అను పదమునకు అర్థము రాజుగారికి "నిర్దోషమైన" లేదా "లోపంలేని" హృదయం ఉన్నదని అర్థం (6:9 చూడండి) మరియు అతని కార్యములు అసమర్థత లేనివిగా సూచిస్తాయి. "నిర్దోషమైన... చేతులు" శుద్ధ చేతులను (కీర్తనలు 24:4; 26:6; 73:13) అంటే "పాపంలేని ప్రవర్తనను" సూచిస్తుంది. అబీమెలెకు యేమని ఆరోపిస్తున్నాడంటే, శారా పట్ల అతని యొక్క ఆలోచన మరియు కార్యము దుష్ట ఉద్దేశ్యం కలిగి లేదని చెప్పాడు.

**వచనము 6. దేవుడు** అబీమెలెకుతో **స్వప్నమందు మాట్లాడి** శారాను తన అంతఃపురములో చేర్చుకొనుటలో తను **యధార్థ** (సంపూర్ణ) **హృదయంతో ఉన్న** విషయం నేనెరుగుదును అని హామీ పలికాడు. దేవునికి ఇది మాత్రమే తెలియడం కాదు కాని ఆయన ఇలా కూడా చెప్పెను, **నీవు నాకు విరోధముగా పాపము చేయకుండ ... అడ్డగించితిని.** తరువాత వాక్యము వ్యభిచార తీవ్రతను ఒత్తి చెప్తుంది. అలాంటి నేరం శారాకి మరియు అబ్రాహాముకు వ్యతిరేకంగా చేసిన కార్యం మాత్రమే కాదు గానీ; వివాహానికి ఆధారము మరియు పునాదియైన దేవునికి వ్యతిరకముగా చేసిన కార్యము (2:18–25). దేవుడే శారా పట్ల అబీమెలెకుకు ఉన్న లైంగిక కోరికను నియంత్రించాడు అందుకే ఆమెను ముట్టనియ్యలేదు (లైంగికంగా) మరియు మరణమునకు దారితీసే కార్యమును చేయనీలేదు.

**వచనము 7.** వేరే పురుషుని భార్యయైన శారా ద్వారా ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితి యొక్క నిజమైన స్వభావాన్ని దేవుడు అబీమెలెకుకు తెలియజేసి, తను అందుకున్న సమాచారమును బట్టి రాజు పనిచెయ్యాలి అని నిరీక్షించాడు. ఒక విలక్షణ అన్యమత పాలకుడు మాత్రం పరిస్థితిని హేతుబద్ధం చేసి, అబ్రాహాము అబద్ధం చెప్పాడు కాబట్టి శారాని ఉంచుకొనుటలో హక్కు ఉన్నది అని ముగించేవారేమో. ఇలా జరగకుండా ఉండడానికి, దేవుడు అబీమెలెకుతో శారాని

అతని భర్తకు తిరిగి ఇవ్వమని ఇలా చెప్పెను, **అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును, నీవు బ్రతుకుదువు.**

వాక్యములో "ప్రవక్త" అను పదము ఉపయోగించబడింది ఇదే మొదటిసారి. ఇక్కడ ఇతరుల కోసం ప్రార్థనలో వేడుకునే వారిని సూచిస్తుంది. తరువాత ప్రవక్తలు— మోషే, సమూయేలు, యిర్మీయా, ఆమోసు మరియు మిగతావారు— ఇశ్రాయేలీయుల కొరకు ప్రార్థించారు. అయితే, దేవుడు ప్రవక్తలను మొదటిగా సంబంధిత సందేశాలను ప్రజలకు ప్రకటించుటకు, నీతిగా జీవించుటలో మార్గదర్శం ఇచ్చుటకు, వారు విఫలమైనప్పుడు పాపంచేసిన వారిగా తీర్పు ఇచ్చుటకు, వారు తిరుగుబాటు చేస్తే రాబోయే విపత్తు గురించి హెచ్చరించుటకు, వారు పశ్చాత్తాపపడి ఆయనవైపు తిరిగితే భవిష్యత్తుకు ఒక నిరీక్షణ ఇచ్చుటకు పిలిచాడు. సొదొమ తరుపున అబ్రాహాము అప్పటికే వేడుకునే వాడిగా పనిచేసాడు (18:23—33), మరియు ఇప్పుడు తను మరియు తన ప్రజలు బ్రతుకుటకు అబ్రాహాము ఒక ప్రవక్త లాగా పనిచేస్తాడని దేవుడు అబీమెలెకుతో చెప్పెను. మరియు రాజును ఈ విధంగా హెచ్చరించెను, నీవు శారాను అబ్రాహాముకు కప్పగించనియెడల అతను మరియు అతని ప్రజలందరూ నిశ్చయముగా చచ్చెదరని చెప్పెను.

## అబ్రాహాముతో అబీమెలెకు పరిష్కారం (20:8–18)

**[8]తెల్లవారినప్పుడు అబీమెలెకు లేచి తన సేవకులందరిని పిలిపించి ఈ
సంగతులన్నియు వారికి వినిపించినప్పుడు ఆ మనుష్యులు మిగుల భయపడిరి.
[9]అబీమెలెకు అబ్రాహామును పిలిపించి–నీవు మాకు చేసిన పనియేమిటి? నీవు నా
మీదికిని నా రాజ్యము మీదికిని మహాపాతకము తెప్పించునట్లు నేను నీ యెడల
చేసిన పాపమేమిటి? చేయరాని కార్యములు నాకు చేసితివని అతనితో చెప్పెను
[10]మరియు అబీమెలెకు– నీవేమి చూచి ఈ కార్యము చేసితివని అబ్రాహాము
నడుగగా [11]అబ్రాహాము–ఈ స్థలమందు దేవుని భయము ఏమాత్రమును లేదు
గనుక నా భార్యనిమిత్తము నన్ను చంపుదురనుకొని చేసితిని. [12]అంతేకాక–ఆమె నా
చెల్లెలనుమాట నిజమే; ఆమె నా తండ్రి కుమార్తెగాని నా తల్లి కుమార్తె కాదు; ఆమె
నాకు భార్యయైనది [13]దేవుడు నన్ను నా తండ్రియిల్లు విడిచి దేశాంతరము
పోవునట్లు చేసినప్పుడు నేను ఆమెను చూచి–మనము పోవు ప్రతి స్థలమందు–
ఇతడు నా సహోదరుడని నన్ను గూర్చి చెప్పుము; నీవు నాకు చేయవలసిన
ఉపకారమిదేయని చెప్పితిననెను. [14]అబీమెలెకు గొఱ్ఱెలను గొడ్లను దాసదాసీ
జనులను రప్పించి, అబ్రాహాముకిచ్చి అతని భార్యయైన శారాను అతనికి తిరిగి
అప్పగించెను. [15]అప్పుడు అబీమెలెకు–ఇదిగో నా దేశము నీ యెదుట నున్నది.
నీకిష్టమైన స్థలమందు కాపురముండుమనెను. [16]మరియు అతడు శారాతో– ఇదిగో
నీ అన్నకు నేను వెయ్యి రూపాయలిచ్చియున్నాను. ఇది నీ యొద్దనున్న వారందరి**

**దృష్టికి ప్రాయశ్చిత్తముగా నుండుటకై యిది నీ పక్షముగా ఇచ్చియున్నాను. ఈ విషయమంతటిలో నీకు న్యాయము తీరిపోయినదనెను. [17]అబ్రాహాము దేవుని ప్రార్థింపగా దేవుడు అబీమెలెకును అతని భార్యను అతని దాసీలను బాగుచేసెను; వారు పిల్లలుకనిరి. [18]ఏలయనగా అబ్రాహాము భార్యయైన శారానుబట్టి దేవుడు అబీమెలెకు ఇంటిలో ప్రతి గర్భమును మూసియుండెను.**

**వచనము 8.** దేవుని నుండి భయంకరమైన హెచ్చరిక పొందుకున్న తరువాత, **అబీమెలెకు** సమయమును వ్యర్థపరచలేదు. **తెల్లవారినప్పుడు లేచి, తన సేవకులందరిని పిలిపించి**, వారితో ప్రభువు హెచ్చరించిన సంగతులన్నీ చెప్పెను. ఆ సమాచారమును బట్టి ఆ **మనుష్యులు మిగుల భయపడిరి**. ఈ కలత వలన రాజుగారి సేవకులందరు తమ ప్రభువు యెదుటకు అబ్రాహామును పిలిపించెను.

**వచనము 9. అబీమెలెకు** తన ప్రశ్నల వరుసను ఇలా మొదలుపెట్టెను **నీవు మాకు చేసిన పనియేమిటి?** రాజు ఆస్థానములో ప్రతివారికీ అబ్రాహాము మోసము గూర్చి మరియు వారిమీద ఉన్న మరణపు ముప్పును గూర్చి తెలిసియున్నందున ఈ మొదటి ప్రశ్న అలంకార స్వభావం గలది. ఐగుప్తు ఫరో, ఇలాటి సందర్భంలోనే ఇలాటి ప్రశ్నే శారాకు కావలసిన సోదరుని అడిగెను (12:18).

అబ్రాహాముకు స్పందించే సమయం ఇవ్వకుండానే, రాజు తన ప్రశ్నను ఇలా కొనసాగించెను, **నీవు నా మీదికిని నా రాజ్యము మీదికిని మహాపాతకము తెప్పించునట్లు నేను నీ యెడల చేసిన పాపమేమిటి?** "పాపమునకు" వాడిన పదమేమిటంటే חֲטָאָה (*chᵃta'ah*), ఇది "అపరాధము" లేదా "నేరము" అను ఆలోచనను సూచిస్తుంది. ఎందుకంటే, పశ్చిమ ఆసియా వాక్యాలలో వ్యభిచారం నేరస్తుడను "గొప్ప నేరం" చేసిన "అపరాధిగా" చూసేవారు.[5] ఒక కోణంలో, అబీమెలెకు ఇలా అడుగుతున్నాడు, "నేను నీకు విరుద్ధంగా ఏమి పాపం చేశానని నాపై మరియు నా ప్రజలపై ఇలాటి అపరాధమును తెస్తున్నావు?"

మరోసారి, అబ్రాహాము స్పందించడానికి సమయం ఇవ్వబడలేదు, ఎందుకంటే ప్రధానమైన పాపం అతనిదేనని స్పష్టమైనది. అతను అబద్ధం చెప్పిన తరువాతే అబీమెలెకు శారాని తన అంతఃపురములోకి చేర్చుకొనెను. అందువలన, కటువైన చివాట్లతో రాజు ఇలా కొనసాగించెను: **చేయరాని కార్యములు నాకు చేసితివని అతనితో చెప్పెను.** వాస్తవానికి ఇది సత్యం. అబ్రాహాము మరియు శారా ఫరోను మోసం చేసినప్పుడు ఐగుప్తీయులకు ఉన్న కీర్తి అబీమెలెకుకు మరియు అతని ప్రజలకు లేకపోయెను. ఈ రాజు పరదేశికి దయ చూపించి, అబీమెలెకు భూస్థానికుల వలె నీరు మరియు ఆహారం కోసం పోటాపోటీగా అబ్రాహాముకు విస్తారమైన బలగం, గొఱ్ఱల మందలు ఉన్నపటికీ వారి ప్రదేశములో ఉండుటకు అనుమతించెను. ఆ పరదేశి దయతో స్పందించి తన పట్ల మరియు తన రాజ్యము

పట్ల ఆసక్తిని చూపించాలని రాజు ఆశించాడు.

**వచనము 10**. న్యాయ అన్యాయంలో, తన ప్రశ్నకు సమాధానం చెప్పాలని రాజు కోరెను: **నీవేమి చూచి ఈ కార్యము చేసితివని అబ్రాహాము నడిగెను?** ఈ ప్రశ్నలో "చూచి" అనేది ראה (*ra'ah*, "చూచి") అను హెబ్రీ పదమునకు సరియైన భాషాంతరము కాదు. KJV శబ్దార్థ ప్రకారముగా: "నీవు ఏమి చూసావు ... ?" దీనికి ఇంకా కొంత వివరణ అవసరం. NRSV వాక్యానికి దగ్గరగా ఉంటుంది అది: "నీవు ఏమి ఆలోచిస్తున్నావు ... ?" John T. Willis అను వ్యక్తి ఆశ్చర్యంగా శబ్దార్థ అనువాదానికి మరియు హెబ్రీ వివరణకు మధ్య సమతౌలికంగా ఈ ప్రశ్నను ఇచ్చాడు: నీవు ఏమి (భవిష్యత్తును) చూస్తున్నావు? మరో మాటలలో, అబీమెలెకు ఇలా అడుగుతున్నాడు, "ఏమి జరుగుతుందని అనుకోవడం వలన ఈ అబద్ధం చెప్పావు?"[6] ఈ సన్నివేశమంతా అబీమెలెకుకు వారి ఇంటివారు మరియు తన సేవకుల యెదుట ఒక గొప్ప అవమానముగా ఉన్నది. సాధారణ పరిస్థితుల్లో, బహుశా అది అబ్రాహాము ప్రాణం మీదికి వచ్చియుండేది. దేవుని హెచ్చరిక వలన పితరుని శిక్షించడానికి రాజు భయపడినప్పటికీ, తన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా అబ్రాహాముకు క్షమాభిక్ష పెట్టకూడదనుకున్నాడు. చివరిగా, నిందితుడు మాట్లాడుటకు రాజు అనుమతించెను.

**వచనము 11**. అబ్రాహాము తనకు అనుకూలంగా మాట్లాడడం మొదలుపెట్టి, మొదట తనను తాను ఖండించెను. మొదట, **ఈ స్థలమందు దేవుని భయము ఏమాత్రమును లేదు గనుక నా భార్యనిమిత్తము నన్ను చంపుదురనుకొని చేసితిని** అని చెప్పి అబీమెలెకును మరియు ఆయన ప్రజలను అపార్థం చేసుకున్నానని ఒప్పుకున్నాడు (12:11, 12; 20:2పై వ్యాఖ్యానం చూడండి). ఈ ప్రజలకు మానవ జీవితముపై గౌరవం లేదా నైతిక సూత్రాలకు ప్రాధాన్యత లేదని తప్పుగా ఆలోచించుకున్నాడు. కనాను దేశములో పితరుని యొక్క సొంత అనుభవం తన భయమును తగ్గించింది ఎందుకంటే అతను అక్కడ దాదాపు ఇరవై ఐదు సంవత్సరాల పాటు నివసించాడు మరియు గతంలో ఈ విధంగా బెదిరింపులు లేవు. ఈ సమయమంతటిలో అతనికి కేవలం ఒకే ఒక భౌతిక ముప్పు గురించి మనకు తెలుసు: తూర్పు నుండు నలుగురు రాజుల దాడి. అప్పుడు కూడా, దేవుడు అబ్రాహాముకు మరియు అమోరీ సోదరుల దళాలతో కలిపి సొంత సైన్యమునకు, ఆక్రమణదారులపై విజయం ఇచ్చాడు (14:13–16).

ఈ దుఃఖ సంఘటనను ఆదికాండ కథనము యొక్క విస్తృత సందర్భంలో చూస్తే, దేవుడు అబ్రాహామును మెసొపొతమియా నుండి ఏ విధంగా పిలిచాడో మరియు గొప్ప గొఱ్ఱెలమందలతో, పశువులతో, ధనముతో ఎలా దీవించాడో అబ్రాహాము మర్చిపోయినవాడిగా కనిపిస్తుంది. అదనంగా, అతనికి వందలమంది యుద్ధనైపుణ్యం కలిగిన పనివారు ఉన్నారు (14:14); వాస్తవానికి, కనానులో ఎక్కువమంది సొంత సైనికులు ఉండియుండవచ్చు. కాని ఆయన ఎందుకు

భయపడ్డాడు? విశ్వాసమును కోల్పోయాడా? "అబ్రామా భయపడకుము; నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని" (15:1) దేవుడు చెప్పిన మాటలను ఇక నమ్మలేదా? సంవత్సరము లోపు అతనికి మరియు అతని భార్యకి కుమారుడు కలుగుతాడని, మరియు ఆమె వలన జనముల రాజులు కలుగుతారని ఇటీవల చేయబడిన దేవుని వాగ్దానముపై నమ్మకం లేదా (17:16, 17; 18:10–14)? ఇది అబ్రాహాము జీవితంలో తక్కువ కొన. శారాని అబీమెలెకుకు ఇవ్వడం ద్వారా, దేవుడు ఆమెకు పుట్టే బిడ్డ తన సొంత శరీరం నుండి వస్తాడని చెప్పిన దేవుని వాగ్దానమును అపాయంలో పడేస్తుంది.

**వచనము 12**. అబ్రాహాము యొక్క రెండవ వాదన దయనీయ ఉదాహరణయైన హేతుబద్ధమైనది మరియు మోసమైనది. అతను శారా గురించి అబద్ధం చెప్పలేదని సాంకేతిక కారణాలను పేర్కొంటూ ఇలా చెప్పాడు, **ఆమె నా చెల్లెలనుమాట నిజమే; ఆమె నా తండ్రి కుమార్తెగాని నా తల్లి కుమార్తె కాదు**. శారా తన భార్య అనే విషయాన్ని చాల తేలికగా అబ్రాహాము విడిచిపెట్టినందున ఇది సంగం సత్యం. పితరుని మాట సగం సత్యమైనందునను, మరియు అది రాజును మోసగించుటకు ఉద్దేశించినందునను అది పాక్షిక సత్యమైయుంది.

**వచనము 13**. అబ్రాహాము తన రక్షణ కొరకు మాట్లాడిన చివరి మాటలు కూడా బలహీనమైనవే. వారు రాజుకు చెప్పిన అబద్ధం తమ నిరంతరమైన వాడుకయని ఒప్పుకోవడం ఆశ్చర్యకరమైనది. పితరుడు శారాని ఇలా హెచ్చరించాడు, **మనము పోవు ప్రతి స్థలమందు– ఇతడు నా సహోదరుడని నన్ను గూర్చి చెప్పుము; నీవు నాకు చేయవలసిన ఉపకారమిదేయని చెప్పెను.** ఈ వాక్య భాగంలో "దయ" అని అనువదించబడిన పదము חֶסֶד (*chesed*)నకు, "నిజమైన ప్రేమ" (NRSV), "కృప" (NASB), లేదా కేవలం "ప్రేమ" (NIV) అని అర్థము. "ఇలా నీవు నీ ప్రేమను [*chesed*] నాకు వ్యక్తపరచాలి: నేను నీ సహోదరుడను అని చెప్పుట ద్వారా" అని అబ్రాహాము శారాతో చెప్పినప్పుడు తరువాత అనువాదం అబ్రాహాము మనస్సులో ఉండి యుండవచ్చు. ఐగుప్తులో ఫరో యెదుట సాక్షమిచ్చిన వారి మోసపు మాటలు మొట్టమొదటిగా దాఖలు చేయబడినవి(12:10–20). అయితే, ఇలాంటి మోసపు ఉపాయాన్ని ఇతర సందర్భాలలో కూడా ఉపయోగించారని అబ్రాహాము మాటలు సూచిస్తున్నాయి. అయితే, వ్యాఖ్యాత ఈ రెండు కథలను మాత్రమే భద్రపరచెను, ఇలాటి సంగతులు ఏవైనాగాని కేవలం ఊహాగానాలు మాత్రమే.

**వచనము 14**. అబ్రాహాము మరియు శారా వారి సంబంధం గురించి మొదటిగా ఫరోతో అబద్ధం చెప్పినప్పుడు, పితరుడు రాజు దగ్గర నుండి తన కపటము కనుగొనబడక మునుపు విలువైన బహుమానములను అందుకొనెను (12:16). ఈ సందర్భంలో, శారా నిజముగా పితరుని భార్య అని తెలిసిన తరువాత **అబీమెలెకు అబ్రాహాముకు విలువైన బహుమతులను అనగా గొర్రెలను గొడ్లను**

**దాసదాసీ జనులను ఇచ్చెను**. పశ్చిమ ఆసియాలో గల పురాతన చట్టాలకు అనుగుణంగా, ఫరో యొక్క బహుమానము వధువు తరపున తండ్రికి లేదా ఆయన చనిపోతే తరువాత సహోదరుడుకు ఇచ్చే కట్నం వలె కనిపిస్తుంది. గెరారు రాజు ఇచ్చిన బహుమానము దుఃఖపడ్డ అబ్రాహాముకు పరిహారంగా చెల్లించెను, ఎందుకంటే అబీమెలెకు తెలియకుండా తన అంతఃపురమునకు శారాని తీసుకున్నందుకు నష్టపరిహారంగా చెల్లించెను. అప్పుడు రాజు అతని **భార్యయైన శారాను అతనికి తిరిగి అప్పగించెను.**

**వచనము 15. అబీమెలెకు** దాతృత్వం మరలా అబ్రాహాముకు తను ఈ వచనములో ఇచ్చిన ప్రకటన ద్వారా కనబడుతుంది: **ఇదిగో నా దేశము నీ యెదుట నున్నది. నీకిష్టమైన స్థలమందు కాపురముండుమనెను.** వాస్తవమేమిటంటే– మోసముచేయబడిన, బాధపెట్టబడిన మరియు పరదేశి ద్వారా అవమానపడ్డ ఈ అన్యరాజు, అతని కిష్టమైన స్థానంలో తన పరివారం అంత నివసించుటకు అనుమతించిన సంగతి ఆశ్చర్యంగా ఉంది. ఐగుప్తులో ఫరో తన మనుషుల చేత అబ్రాహాము మరియు శారాను ఏ విధంగా త్వరగా బయటకు పంపారో ఇతని స్పందన దీనికి విరుద్ధంగా ఉంది (12:20). అబ్రాహాము యందు అంత దయగా ఎందుకు వ్యవహరించాడంటే అబ్రాహాము ప్రార్థనల వల్ల మరియు సమ్మతి వల్ల తనకు మరియు తన ప్రజలకు శరీర స్వస్థత కలుగుతుందని రాజుకు ఖచ్చితంగా తెలుసు.

**వచనము 16**. అబీమెలెకు **శారా** వైపు చూచి జంతువులకు మరియు బానిసలకు అదనంగా నీ అన్నకు నేను **వెయ్యి**[7] **రూపాయలిచ్చాను అని చెప్పెను.** అబీమెలెకు అబ్రాహామును శారా యొక్క "భర్త" అని కాకుండా "సహోదరుడు" అని పలికెను. ఈ వాక్యములో ఉన్నటువంటి హాస్యాన్ని మనం మర్చిపోకూడదు: రాజు ఇప్పటికీ అబ్రాహాము మరియు శారా అతనికి కలిగించిన మోసముపై కలత చెందుతున్నాడు. వెండి విషయమై, అతను ఇలా అన్నాడు, **ఇది నీ యొద్దనున్న వారందరి దృష్టికి ప్రాయశ్చిత్తముగా నుండుటకై యిది నీ పక్షముగా యిచ్చియున్నాను. ఈ విషయమంతటిలో నీకు న్యాయము తీరిపోయినదనెను.**

"న్యాయము తీరిపోయెను" అనుదానికి హెబ్రీ పదము כְּסוּת עֵינַיִם (*kesuth ʻeynayim*), అక్షరార్థంగా "కనులను కప్పడం" (KJV) అని అర్థం. NIVలో "నేరమును కప్పడం" అని అన్వయించబడింది. అబ్రాహాము సహచరుల కన్నులకు మరుగుపరచబడింది లేక రాజు శారాను తన అంతః పురములోనికి చేర్చుకున్నాడు అను విషయమును వినకుండునట్లు చేయుటను ఈ అనువాదం సూచిస్తుంది. అందరూ అబీమెలెకులో ఏ తప్పు తలంచలేదు, ఎందుకంటే ఆమె అబ్రాహాము భార్యయని తెలియదు. ఇంకా, ఆమె తన ఇంట్లో ఉండగా లైంగికంగా ఆమెను తాకలేదు. అందువలన, ఈ అనుభవం వల్ల శారాని ఎవ్వరూ కూడా వెక్కిరించకూడదు లేదా తేలికగా మాట్లాడకూడదు. ఈ కోణంలో, ఆమె పూర్తిగా

విడుదల పొందింది, నింద నుండి తప్పించబడింది.

**వచనము 17, 18**. అప్రియమైన చిత్రకథ అబీమెలెకు చేసిన తప్పు కార్యాలను సరిచేసుకోటానికి తీసుకున్న చర్యల తరువాత ముగియబడింది. **అబ్రాహాము దేవుని ప్రార్థింపగా దేవుడు అబీమెలెకును అతని భార్యను అతని దాసీలను గొడ్రాలతనం నుండి బాగుచేసెను, తద్వారా పిల్లలు** కలుగుటకు శక్తినిచ్చెను. "సహోదరుడు" అను పదం ముందు వచనంలో వ్యగ్యంగా ఉపయోగించినట్లుగా, మరో వ్యంగ్య ఉదాహరణ ఇక్కడ కనిపిస్తుంది. అబ్రాహాము దేవునికి ప్రార్థించెను, మరియు దానికి ప్రతిఫలంగా అబీమెలెకు ఇంట్లో ఉన్న స్త్రీలందరూ మరోసారి పిల్లల్ని కనే శక్తిని పొందెను. **వారి గోడ్రాలి తనమునకు కారణం ఏలయనగా అబ్రాహాము భార్యయైన శారానుబట్టి దేవుడు అబీమెలెకుఇంటిలో ప్రతి గర్భమును మూసియుండెను.** వారి వివాహమైన సంవత్సరములన్ని మరియు వారి విశ్వాస పరీక్షలో, శారా యొక్క గర్భం మూయబడినప్పుడు (16:2), అన్యరాజు తరపున అబ్రాహాము యొక్క ప్రార్ధన ఎందుకు సమర్ధవంతమైనది?

తరువాత అధ్యాయములో, వారి యొక్క నిరాశ సంవత్సరాలు చివరకు ఆనందంగా మారాయి. శారా యొక్క వృద్ధాప్యంలో వాగ్దాన కుమారుడు జన్మించడానికి దేవుడు తన గర్భాన్ని కూడా తెరచాడు.

## అన్వయము

### అబద్ధం చెప్పుటలో ప్రమాదం (అధ్యాయము 20)

*అబద్ధము అనునది ప్రజలు తరచుగా సమర్థించు ఒక పాపము.* చాలాసార్లు, మనుష్యులు అబద్ధం ఆడుతుంటారు ఎందుకంటే వారి స్వార్థం లేదా శ్రేయస్సు కోరుతుందని నమ్ముతారు. అదే విధంగా, వారు ఒక అసత్యమును మరొక వ్యక్తి మంచికోసం లేదా సమాజం యొక్క మంచి కోసం అని సమర్థిస్తారు. ఎందుకంటే, ఈ విధంగా చాలా అబద్ధాలు సమర్థింపబడతాయి, అబద్ధం చెప్పే అలవాటును అభివృద్ధి పరచడం సులభం. అబ్రాహాము మరియు శారా వారు భార్యభర్తలుగా తమ సంబంధం గురించి తరచుగా అబద్ధమాడినప్పుడు, ఆ అలవాటును పరిపూర్ణం చేశారు. 20:13లో దేవుడు చాలాకాలం క్రితం తనను మెసొపొతమియలోని "(తన) తండ్రి ఇంటిని విడిచి దేశాంతరము పోవునట్లు" ఆజ్ఞాపించినప్పుడు, తన భార్యతో ఇలా చెప్పెను: "మనము పోవు ప్రతి స్థలమందు– 'ఇతడు నా సహోదరుడని' నన్ను గూర్చి చెప్పుము" ఇవన్నియు అబ్రాహాము అబీమెలెకుతో ఒప్పుకొనెను.

వారు ఈ ప్రణాళికలను ఉపయోగించుటలో ఆదికాండము రెండే ఉదాహరణలను లిఖించినప్పటికీ (12:11–13; 20:2), ఇరవై నాలుగు

సంవత్సరాల విరామంలో ఇంకా చాలా సంఘటనలను కథకుడు విశదపరచలేదు. ఎందుకంటే వారు మొదట ఈ వ్యూహాన్ని అవలంబించారు. అబ్రాహాము స్పష్టంగా ఇటువంటి అబద్ధమును నిర్దిష్టపరచాడు. ఎందుకంటే మొదట అతను శారా శ్రేయస్సు కోరక తన సొంత శ్రేయస్సు కోరుకున్నాడు. రెండు విషయాలలో, అలాటి అబద్ధమునకు విముక్తి తన సొంత జీవితం రక్షించుకోవడమే (12:12; 20:11), అది అతనికి ఏమైనా జరిగితే బాధ్యత భారం అతని భార్యపై ఉంది. అదనంగా, తన అబద్ధం ఫరోపై, అబీమెలెకుపై లేదా వారి ప్రజలపై ప్రభావం చూపుతుందని పితరునికి ఆందోళన కలుగలేదు.

అబ్రాహాము మరియు శారా నిమగ్నమైన అబద్ధం యొక్క స్వభావం సగం సత్యం చెప్పడం; అయితే, ఇది ఒక అబద్ధంలో అస్సలు సత్యం లేనట్లే సంహారకమైనది. అబద్ధముతో కలసిన చిన్న సత్యము అబద్ధమును రుచికరముగా మరియు మోసపూరితంగా చేస్తుంది. క్రింది కథలలో ఉదాహరణలు కనిపిస్తాయి: ఏదెను తోటలో సాతాను హవ్వను (ఆదామును) మోసం చేసెను (2:27; 3:1–13); హేబెలు హత్య తరువాత దేవునితో కయీను యొక్క నాణ్యతలేని జవాబు (4:8, 9); మరియు సంఘం యెదుట మరియు ప్రభువు యెదుట అననీయ మరియు సప్పీరా యొక్క అబద్ధం (అపొ. 5:1–11).

మానవుడు ఎల్లప్పుడు అబద్ధం కోసం ఒక ప్రవృత్తిని కలిగి ఉంటున్నాడు. ఇది పది ఆజ్ఞలలో (నిర్గమ. 20:16), పరిశుద్ధత నిబంధనలో (లేవీ. 19:11, 12), యేసు బోధనలలో (మత్తయి 19:18) మరియు ఆదిమ సంఘములో (ఎఫెసీ. 4:25; కొలొస్సి. 3:8, 9; యాకోబు 3:14) నిషేధించబడింది. హెబ్రీ 12:1లో గల మాటలలో, అబద్ధము అనునది అబ్రాహాముకు పెట్టినట్లుగా "సుళువుగా చిక్కులబెట్టు" పాపము. పితరుడు ఒప్పుకున్నట్లుగా, అబద్ధము అలవాటుగల ఆచారంగా మారడానికి మనం అనుమతించ కూడదు (20:13).

*విశ్వాసం లేకపోవడం అనేది తరచూ అబద్ధం మాట్లాడటకు మూల కారణం.* లేఖనాల్లో విశ్వాసులకు తండ్రిగా ప్రశంసించబడిన అబ్రాహాము (రోమా. 4:11, 16), తరచూ తన విశ్వాసముతో పెనుగులాడాడు. దేవుడు అతనిని చాలా సంవత్సరాలు చాలా విధాలుగా ఆశీర్వదించాడు, మెట్టుకు తను దేవుని నమ్మి "విశ్వాసమువలన" నడుచుకొనక "వెలిచూపును" బట్టి నడుచుకొనెను (2 కొరింథీ. 5:7).

దేవుని సహాయము ద్వారా, అబ్రాహాము యింట పుట్టి అలవరచబడిన దాసులు నలుగురు తూర్పు రాజులను ఓడించెను (14:14–20) మరియు తప్పనిసరిగా అబీమెలెకు ద్వారా సాధ్యమయ్యే దాడుల నుండి కూడా రక్షించగలరు. అయితే, "విశ్వాసం యొక్క డాలు" (15:1; ఎఫెసీ. 6:16) అయిన దేవుని యందు నమ్మికయుంచక, అబ్రాహాము ఫిలిష్తీయ రాజుకు మరియు అతని సైనికులకు భయపడి అబద్ధము చెప్పెను. అతనిని చాలా కాలం విస్తారంగా

దీవించిన ఎల్–షద్దాయ్ (సర్వశక్తిగల దేవుడు; 17:1)ని మరచాడు.

ఇలాటి అనుభవమే క్రీస్తు యొక్క శిష్యులకు కూడా కలిగింది. తమకు సరిపడినంత విశ్వాసం ఉండడం ద్వారా వారి వృత్తిని విడిచిపెట్టి పాలస్తీన దేశమంతా ఆయనను వెంబడించారు. ఆయన చేసే స్వస్థత కార్యములు చూడగా వారి విశ్వాసం అభివృద్ధి చెందెను. అయినప్పటికీ, గలిలయ సముద్రంలో కలిగిన తుఫాను మధ్యలో, వారు ఆశ వదులుకున్నారు. యేసు వారి కొద్దిపాటి విశ్వాసం వలన వారిని గద్దించెను (మార్కు 4:40).

మరో సందర్భంలో, ప్రభువు ఇలా చెప్పెను, మీది అల్పవిశ్వాసము; మీకు "ఆవగింజంత," విశ్వాసముంటే ఖచ్చితంగా గొప్ప కార్యాలు చేస్తారు (మత్తయి 17:20). ప్రభువులో వారి విశ్వాసం సన్నగిల్లింది మరియు నీరుగారింది. కనుక ఇది అబ్రాహాముకు మరియు ఇతర గొప్ప పురుషులకు మరియు మనకు కూడా ఉంది. నమ్మే హృదయంలో కూడా, కొంత అపనమ్మకం వచ్చే ప్రమాదం ఉంటుంది (మార్కు 9:24).

12:17–19లో ఐగుప్తులో ఫరోకు మరియు అతని ఇంటివారిపై తెగుళ్లు తెచ్చిన అబద్ధమే 20:9–13లో అబ్రాహామును స్థానిక పాలకుని యెదుట తాను చేసిన మోసము గురించి వివరించేందుకు హాజరుకావడానికి కారణమైనది. అతను ఉల్లంఘించినా లేదా సగమే విధేయత చూపినా, వాగ్దాన దేశమునకు సురక్షితముగా నడిపించి మరియు కాపలా కాసిన దేవునియందు ఎందుకు విశ్వాసముంచలేదు మరియు పాఠమును నేర్చుకొనలేదు?

*అబద్ధం తరచుగా ఎక్కువ ఇబ్బందికి కారణమౌతుంది.* అబ్రాహాము తనతో స్పర్శ కలిగియున్న వారందరికీ దీవెనకరంగా ఉండాలి. ఐగుప్తులో, ఆశీర్వాదమునకు బదులుగా, పితరుని యొక్క అబద్ధము ఫరో యింటివారందరి పైకి తెగుళ్లు తెచ్చింది (12:17). అదేవిధంగా, గెరారులో, అబ్రాహాము ఈ అబద్ధం చెప్పుట ద్వారా అబీమెలెకుకు శ్రమను మరియు విపత్తును తెచ్చెను (20: 3, 7, 17). అబీమెలెకు ఇంటిలోనున్న స్త్రీల "ప్రతి గర్భమును మూసివేసెను" (20:18).

అదే విధంగా, బత్షెబతో తన వ్యభిచారాన్ని కప్పిపుచ్చుకొనేలా హిత్తీయుడైన ఊరియాను యుద్ధ రంగం నుండి ఇంటికి రప్పించడానికి దావీదు యొక్క మోసపూరితమైన అబద్ధం, చివరకు రాజుపట్ల నిజాయితీపరుడిగా ఉన్న సేవకుడి ప్రాణం పోవడానికి కారణమైంది (2 సమూ. 11:1–27). దీనికి తోడు, వ్యభిచారం వలన పుట్టిన బిడ్డ చనిపోగా, దావీదు ఇంటివారికి సదాకాలం యుద్ధం తప్పలేదు (2 సమూ. 12:10); మానభంగం హత్య అంతర్యుద్ధం యుద్ధంలో మరణించడం వంటి చర్యలద్వారా అతని పిల్లలు ఒకరి పట్ల ఒకరు పాపంచేయడంతోబాటు తండ్రిపట్ల కూడా పాపం చేశారు (2 సమూ. 13–18). ఈ విధంగా, రాజు ఊరియా భార్యతో తన వ్యభిచారాన్ని కప్పిపుచ్చుకున్నందుకు మరియు తన "పరాక్రమశాలు"లలో ఒకడి హత్యనుబట్టి మిక్కుటమైన శిక్షను ఇబ్బందుల్ని

అనుభవించాడు (2 సమూ. 23:22, 39; 1 దిన. 11:26, 41).

"విశ్వాసఘాతకుల మార్గము కష్టము" (సామెతలు 13:15) అని జ్ఞాని ఒకసారి చెప్పారు. హెబ్రీలో "విశ్వాసఘాతకులు" అనే పదం בָּגַד (*bagad*) బహువచన క్రియావిశేషణం; సాధారణ మానవ సంబంధాల్లో ఉండవలసిన సామాజిక బాధ్యతల్లో "నమ్మకాన్ని వమ్ముచేయడం (వంచించడం)" అని, లేక "మోసంతో వ్యవహరించడం"[8] అని దీని అర్థం. అబ్రాహాము "ఈ స్థలమందు దేవుని భయము ఏ మాత్రమును లేదు" (ఆది 20:11) అని ముందుగానే భావించడం, అతను శారా గురించి అబీమెలెకుతో అబద్ధం చెప్పడానికి మూలమైంది. మరో విధంగా చెప్పాలంటే, సాధారణ మానవసంబంధమైన భార్యాభర్తల సంబంధానికి అన్యులు గౌరవం (మన్నన) ఇవ్వరని అతను ఆలోచించాడు.

దాదాపు ఇరవైనాలుగు సంవత్సరాలపాటు పితరుడు కనాను దేశంలో నివసించాడు, మనకు తెలిసినంత మేరకు, ఇతర స్థానిక పాలకులతో అతను ఇటువంటి సమస్య ననుభవించలేదు. అతని కలతకు తోడు, వివాహం విషయంలో తనకంటె అన్యుడైన రాజుకు ఇంకా ఎక్కువ నైతికత ఉందని అబ్రాహాము తెలుసుకున్నాడు. "(అతని) చేతులతో ఏ దోషముచేయక (అతని) యథార్థ హృదయముతో" శారాను తన అంతఃపురంలోకి తెచ్చానని అబీమెలెకు అంగీకరించాడు (20:5). వాస్తవానికి, పితరుడే శారాతో తన నిజమైన సంబంధం విషయంలో అబద్ధమాడి మోసపూరితంగా వంచించాడు.

అబ్రాహాము అబద్ధం అన్ని తరాల్లోను దేవుని ప్రజలకు ఒక హెచ్చరికగా నిలుస్తుంది: మాటలోను క్రియలోను మోసాన్ని సమర్థించుకొనడం తేలికైన విషయమే. అన్యులకు సైతం విభ్రాంతి (అదురు) కలిగే విధంగా మాట్లాడడం క్రియలు చేయడమనే శోధనకు దేవుని పిల్లలు అతీతులు కారు. పౌలు రోమాలో ఉన్న క్రైస్తవులకు వ్రాసినప్పుడు, కొంతమంది యూదియ సహోదరులనుద్దేశించి "మిమ్మునుబట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్యను దూషింపబడుచున్నది" (రోమా. 2:24; మరియు 2 పేతురు 2:2 చూడండి) అని కఠినమైన మాటల్లో ఆక్షేపించాడు. పాత నిబంధనలో దేవుని ప్రజల్ని ఉద్దేశించి ప్రవక్తలు చేసిన ఆక్షేపణ కూడా ఇదే (యెష. 52:5; యెహెజ్కేలు 36:20–23). కాబట్టి, పౌలు మందలింపు (హెచ్చరిక) నేటికీ వర్తిస్తుంది: "మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమా. 12:2).

*అబద్ధమాడడం ఒక వ్యక్తి నడవడిని హరింపజేస్తుంది మరియు సాక్ష్యాన్ని నిరర్థకం చేస్తుంది.* శారా తన సహోదరి అని చెప్పడానికి అబ్రాహాముకు కొన్ని క్షణాలు మాత్రమే పట్టింది; వారు ప్రయాణించిన ప్రతి స్థలంలోను ఈ అబద్ధాన్నే ఉపయోగించాలని తలంచారు (20:13), కాబట్టి వారు మళ్లీ దీన్నే ఉప

యోగించారు. ఈ అబద్ధం చాలా సంవత్సరాల క్రిందట వారు నాటిన విత్తనం. ఇది పెరిగి వారి జీవితాల్లోనే చేదు ఫలాన్ని (పరిణామం, ఫలితం) ఫలించింది. తుదకు వారు దీన్ని ఇస్సాకుతో పంచుకున్నారు, ఎందుకంటే అతను తదుపరి కాలంలో గెరారులో ఫిలిష్తీయుల మధ్య బస చేసినప్పుడు ఇదే వంచనను (కపటం) తన భార్య రిబ్కా విషయంలో అతను ఉపయోగించాడు (26:6–11). భూమ్మీద మన కాలంలో మంచికైనా లేక చెడుకైనా ఇతరులందరూ మన మీద పూర్తి ప్రభావం చూపుతారు; మనం ఇతరుల్ని ప్రభావితం చేస్తాం.

అబ్రాహాము శారాల అబద్ధం భార్యాభర్తలుగా వారి సంబంధానికి నష్టాన్నే కలిగించింది. అంతే కాదు, ఐగుప్తు గెరారు రాజుల యెదుట వారి పరివారాల యెదుట వారి ఆస్థానంలోని ఉద్యోగుల యెదుట అబ్రాహాము శారాల సాక్ష్యానికి కూడా హాని చేసింది. దీనికి తోడు, జరిగినదాని గురించి విన్నప్పుడు పితరునికున్న పరిజనంలో (దాసదాసీజనం, అనుచరగణం) కొంత మందిలోనైనా తమ యజమానిపట్ల గౌరవం లోపించి ఉండవచ్చు. అబ్రాహాము శారాల కపటం (వంచన) మూలంగా ఏకైక నిజదేవుని గురించి వారి సాక్ష్యం కొంత మేరకైనా అనుమానాస్పదంగా కనపడిందని చెప్పవచ్చు. అసలు విషయమేమిటంటే, "సర్వశక్తిగల దేవు"నికి (17:1) చెందినవారుగా తమకు తాముగా వారెవరో నిరాకరించారని అర్థం.

ఇది కొంతవరకు తదుపరి కాలంలో పేతురు ఎవరితోబాటుగా నడిచాడో ఎవరితోబాటుగా ఉన్నాడో ఎవరిపట్ల తన విశ్వాసాన్ని విధేయతను ప్రకటించాడో ఆ యేసు ఎవరో తనకు తెలియదని నిరాకరించిన దాన్ని పోలి ఉంది (మత్తయి 16:16; 26:33–35, 69–75). వాస్తవానికి, ఇది శిష్యులందరి అనుభవాన్ని పోలి ఉంది. సైనికులు యేసును పట్టుకొని నిర్బంధించినప్పుడు, ఆయన ముందుగా చెప్పినట్టుగానే, రాత్రివేళ శిష్యులందరు పారిపోయి, తమ చర్యల ద్వారా ఆయనను నిరాకరించారు (మత్తయి 26:31, 56). ప్రభువు "మీరు లోకమునకు ఉప్పయి యున్నారు" మరియు "మీరు లోకమునకు వెలుగైయున్నారు" (మత్తయి 5:13–15) అని వారికి ప్రబోధించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ, ఆయనను పట్టుకున్న సమయంనుండి ఆయన పునరుత్థానానికి మధ్య ఉన్న అతిస్వల్ప కాలంలోనే వారి ఉప్పు "నిస్సార" మయ్యింది (మత్తయి 5:13) మరియు వారి వెలుగు మసకబారింది. ఇది వారు తమ దీపాన్ని "కుంచము క్రింద" (మత్తయి 5:15) దాచిపెట్టినట్టుగా ఉంది. శిష్యులు రాత్రివేళ అక్కడనుండి తప్పించు కొని పారిపోవడం (మత్తయి 26:56) మరియు "యూదులకు భయపడి" గది తలుపులు మూసుకొని లోపల ఉండడాన్నిబట్టి (యోహాను 20:19) వారు భయపడ్డారని భ్రాంతి చెందారని తెలుస్తోంది (లూకా 24:21 చూడండి). ఏమైనప్పటికీ, మృతుల్లోనుండి యేసు మహిమాన్విత పునరుత్థానం మరియు శిష్యులకు ఆయన ప్రత్యక్షతలు వారి జీవితాల్ని సమూలంగా మార్చివేసి, వారి

విశ్వాసాన్ని చైతన్యపర్చి వారికి లోకం ఇవ్వలేని మరియు లోకం వారి నుండి ఇక తొలగించలేని ధైర్యాన్ని నిరీక్షణను కలిగించాయి (యోహాను 20:19–31).

నిజానికి, ప్రభువు శిష్యులకు తమ పిలుపుపట్ల విశ్వాస్యతను పెంపొందించుకొనడానికి పట్టిన కాలంకంటె, అబ్రాహాముకు తన పిలుపుపట్ల విశ్వాస్యతను పెంపొందించుకొనడానికి ఎక్కువ కాలం పట్టింది. అబ్రాహాము మెసపొటేమియా అన్యసంస్కృతినుండి తిన్నగా వెలుపలికి వచ్చాడని, కనానీయుల రాజకీయాలు మరియు వారి మతం అతనికి ఆటంకాలుగా ఉన్న కాలంలో అతను జీవించాడనే వాస్తవాన్ని మనం తప్పక గుర్తుంచుకోవాలి. అతను విశ్వాసులకు తండ్రి కావడానికి అతని శరీరం పునర్జీవాన్ని సంతరించుకొనాలి; తొంబై తొమ్మిది సంవత్సరాల అబ్రాహాము వృద్ధశరీరం మరియు ఎనబై తొమ్మిది సంవత్సరాల నిండు వయసులో ఉన్న శారా శరీరం వాగ్దాన పుత్రుని జననంకొరకు అద్భుత రీతిలో చేతనత్వం పొందడం ఒక రకంగా పునరుత్థానం వంటిదే (ఆది. 21 చూడండి).

ఏది ఏమైనప్పటికీ, విశ్వాసం విషయంలో అబ్రాహాము పెనుగులాడడాన్ని మరియు అబద్ధమాడి కపటంగా నడవడాన్ని దేవుడెందుకు చాలా కాలం సహించాడు? ఈ మొదటి ప్రశ్నకు ఎవరైనా ఎటువంటి జవాబు చెప్పినా, వెంటనే మరొక ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. విశ్వాసం విషయంలో మన పెనుగు లాటల్ని, కొన్నిసార్లు పాపానికి సైతం నడిపించే మన బలహీనతల్ని దేవుడెందుకు సహించాలి? మనుషు లందరిపట్ల దేవునికున్న ఉద్దేశం ఒకటే, అబ్రాహాము విషయంలో లాగానే, కేవలం ఆత్మల్ని రక్షించి పర లోక గృహానికి మనుషుల్ని తీసుకొని వెళ్లడం మాత్రమే కాదు; ఇంకా, మన నడవడిని (ప్రవర్తన, నైతిక స్వభావం) పెంపొందించి, మనల్ని క్రీస్తు పోలిక లోనికి మార్చడం కూడా (2 కొరింథీ. 3:18). దేవుడు మనల్ని తనతోను, క్రీస్తుతోను, నిత్యత్వంలో మనం ఒకరితో ఒకరం సహవాసం కలిగి ఉండడంకొరకు మనల్ని సిద్ధపర్చాలని కోరుకుంటున్నాడు.

ఆదాము హవ్వలు నిషేధిత ఫలం తిని పాపం చేసిన తర్వాత ఇంకా ఏదెను తోటలోనే ఉన్న సమయంలో, వారికి తమ సృష్టికర్తతోను మరియు ఒకరితో ఒకరికి మధ్య ఉన్న పరస్పర సంబంధానికి వెంటనే భంగం కలగడం మొదలైంది. వారు దేవునికి భయపడి, ఆయననుండి దాగుకొనడానికి చెట్లల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. ఆదాము తన అతిక్రమం విషయంలో హవ్వను మరియు దేవుని నిందించాడు, హవ్వ తన చర్యకు నైతిక బాధ్యతను సాతాను మీదకు త్రోసివేసింది. తొలి దంపతులు భూలోక స్వర్గంలోనే (ఏదెను తోట) ఉన్నప్పటికీ, వారు తమ స్వంతమని భావించే సాహచర్యంలో ఉండే సంతోషాన్ని సమాధానాన్ని భద్రతను దేవునితో గానీ, ఒకరితో ఒకరుగానీ ఏ మాత్రం అనుభవించలేకపోయారు. ఇందుకు బదులుగా, వారు అపరాధులు భయస్థులు మరియు సంతోషాన్ని కోల్పోయిన వారయ్యారు.

పాపం మనిషిని తమ సృష్టికర్తనుండి వేరుచేస్తుంది మరియు మనిషిలోని దేవుని పోలికను భంగ పరుస్తుంది. దేవుడు అపరిపూర్ణులైన మనుషుల్నెందుకు ఇంకా ఎందుకు సహిస్తూ ఉన్నాడు? ఎందుచేత నంటే, "దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు" (1 యోహాను 4:16) గనక. ఆయన తన కృపనుబట్టి, ఇశ్రాయేలీయుల్ని వారి పాపాల్లో భరించాడు. వారు లోకంలో ఆయన స్వభావాన్ని గుణగణాల్ని ప్రతి బింబించే పవిత్ర ప్రజగా ఉండడంకొరకు వారి నొక నమూనాగా రూపుదిద్దాలని కోరుకున్నాడు (18:18, 19; నిర్గమ. 19:4–6). అదే విధంగా, దేవుడు తన కృపద్వారానే, లోకంలో నేడు క్రైస్తవులతో వ్యవహరిస్తున్నాడు. మనలో పాపాలు వైఫల్యాలున్నప్పటికీ, మనం అబ్రాహాముకు ఆత్మసంబంధమైన పిల్లలము మరియు "(ఆయన) వాగ్దాన ప్రకారము వారసులై" ఉన్నాం (గలతీ. 3:29). పరిపూర్ణమైన విశ్వాసాన్ని లేక సంపూర్ణమైన విధేయతనుబట్టి కాకపోయినా దేవుడు అబ్రాహాము విషయంలో చేసినట్టుగానే, మన పట్ల కూడా సహనం వహిస్తూ మనల్ని క్షమిస్తూ మనల్ని ఆశీర్వదిస్తూ ఉన్నాడు; అయితే ఎందుచేత ననగా పరిపూర్ణమైన నీతిని ధరించిన క్రీస్తులో ఆయన మనల్ని చూస్తూ ఉన్నాడు గనక (2 కొరింథీ. 5:21; గలతీ. 3:26, 27).

---

## సూచనలు

[1]Eliezer D. Oren, "Gerar" in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 2:989–91. [2]కీర్తన 34లోని శీర్షికలో ఫిలిష్తీయుల గాతు రాజును "అబీమెలెకు" అని (ఇది వంశనామం కావచ్చు) సూచించడం జరిగినా, 1 సమూ. 21:10–15లో అతనిని "ఆకీషు" అని పిలిచారు (ఇది వ్యక్తిగత నామం). [3]2 దిన. 35:22 రచయిత మంచి రాజైన యోషీయా మరణించడానికి కారణం అతను "యెహోవా నోటిమాటలుగా పలుకబడిన నెకో మాటలను వినక" పోవడమని పేర్కొన్నాడు. [4]ఇక్కడ అబీమెలెకు ఉపయోగించిన పదం "ప్రభువా" (אֲדֹנָי, *'Adonay*), అయినా 21:22, 23లలో అతను "దేవుడు" (אֱלֹהִים, *'Elohim*) అని మాట్లాడాడు. ఈ రెండింటిలో ఎక్కడా అతను దేవుని వ్యక్తిగత నామమైన "యెహోవా" అనే పేరును (יהוה, *YHWH*) ఉపయోగించలేదు. [5]Elaine Adler Goodfriend, "Adultery," in *The Anchor Bible Dictionary*, 1:82. మోషే ధర్మశాస్త్రం ప్రకారం, వ్యభిచారం మరణదండనకు దారితీసే నేరం (లేవీ. 20:10; ద్వితీ. 22:22). [6]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 275–76. [7]"షెకెళ్లు" అను పదమును జోడించుట ద్వారా NIV ఈ కొలతను స్పష్టపరుస్తుంది. వారి కాలంలో, "షెకెలు" ఒక ముద్ర వేయబడిన నాణెం కాదు గాని ఒక కొలత. [8]Louis Goldberg, "בָּגַד," in *TWOT*, 1:89–90.